


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 07-08-2025 సంపుటి : 07 సంచిక : 89 పేజీలు : 8 వెల : రూ 3-00





## కర్తవ్య భవన్‌ను ప్రారంభించిన మోదీ..
## కీలక మంత్రిత్వ శాఖల కార్యాలయాలన్నీ ఒకేచోట



న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వ కీలక మంత్రిత్వ శాఖల కార్యాలయాలన్నింటినీ ఒక చోట చేర్చే 'కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ బిల్డింగ్స్'లో మొదటిదైన 'కర్తవ్య భవన్ 3' ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారంనాడిక్కడ ప్రారంభించారు. ఢిల్లీలోని అన్ని కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖల కార్యాలయాలు ఇక నుంచి ఇక్కడ నుంచే పనిచేయనున్నారు. ఈ తరహాలో 10 కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ బిల్డింగ్‌లు నిర్మించేందుకు కేంద్రం సంకల్పించింది. ఢిల్లీలో వేర్వేరు చోట్ల ఉన్న ప్రభుత్వ మంత్రిత్వ శాఖల కార్యాలయాలను ఒకే చోటకు తీసుకురావడం ద్వారా పనిసామర్థ్యం, సమన్వయం పెరుగుతుందని కేంద్రం ఆలోచనగా ఉంది. ఇందులో భాగంగా మొదటి కర్తవ్య భవన్-3ని ప్రధాని ప్రారంభించారు. హోం శాఖ, విదేశాంగ వ్యవహారాలు, గ్రామీణాభివృద్ధి, ఎంఎస్ఎంఈ, డీఓపీటీ, పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్, ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వయిజర్ కార్యాలయాలు ఇక్కడి నుంచి పనిచేయనున్నాయి. నార్త్, సౌత్ బ్లాక్‌లలో ఉన్న ఈ కార్యాలయాలు కర్యవ్య భవన్‌కు తరలి రానున్నాయి. రైసిన్ హిల్‌లో రెండు బ్లాక్‌లను భారతదేశ ఇతిహాస, ఆధునిక చరిత్రను ప్రతిబింబించే మ్యూజియంగా మార్చనున్నారు. ప్రస్తుతం పలు కేంద్ర మంత్రిత్వ శాఖల కార్యాలయాలు పాతపడిన శాస్త్రి భవన్, క్రిషి భవన్, ఉద్యోగ్ భవన్, నిర్మాణ్ భవన్‌లలో నడుస్తున్నాయి. ఇవన్నీ 1950-1970 మధ్య నిర్మితమయ్యాయి. ఇవన్నీ నిర్మాణపరంగా కాలం చెల్లినవిగా ప్రభుత్వం భావిస్తోంది. ప్రత్యామ్నాయంగా సెంట్రల్ విస్టా రీడవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ (సీసీఎస్) కింద పది భవంతులు నిర్మించాలని కేంద్ర గృహ, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. వీటిలో 2-3 భవనాలు నిర్మాణ దశలో ఉన్నాయి. అవి వచ్చే నెలలో పూర్తయ్యే అవకాశాలున్నాయి. వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి 10 సీసీఎస్ భవనాల నిర్మాణం పూర్తికావాల్సి ఉంది.




## జీవీఎంసీ స్టాడింగ్ కమిటీ ఎన్నికల్లో సత్తా చాటిన కూటమి

విశాఖపట్నం, ఆగస్ట్ 06: విశాఖపట్నం మహా నగర పాలక సంస్థ (జీవీఎంసీ) మేయర్, డిప్యూటీ మేయర్ పీఠాలను ఇప్పటికే కూటమిలోని పార్టీలు కైవసం చేసుకున్నాయి. బుధవారం తాజాగా జరిగిన స్టాండింగ్ కమిటీ ఎన్నికల ఫలితాల్లో సైతం మెజార్టీ స్థానాలు కూటమిలోని పార్టీ అభ్యర్థులకే దక్కాయి. మొత్తం 10 స్థానాల్లో తొమ్మిది కూటమి.. కేవలం ఒక్క స్థానం మాత్రం వైసీపీకి దక్కింది. అంటే 8 స్థానాల్లో టీడీపీ, ఒక్క స్థానంలో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. ఇక ఈ జీవీఎంసీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగిందని వైసీపీ వర్గాలు ఆరోపిస్తున్నాయి. అయితే గతేడాది స్టాండింగ్ కమిటీ ఎన్నికలలో కూటమి క్లీన్ స్వీప్ చేసిన సంగతి తెలిసిందే. కానీ ఈ సారి మాత్రం కూటమి తొమ్మిది స్థానాలను కైవసం చేసుకుంది.

## మాజీ మంత్రి వివేకా హత్య కేసులో.. ప్రధాన సాక్షి సంచలన వ్యాఖ్యలు



కడప: మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసులో కీలక విషయాలు బయటపడుతున్నాయి. ఈ కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి మాజీ సీఎం జగన్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో అనేక అక్రమాలు, దందాలు జరిగాయని ఆరోపించారు. మాజీ సీఎం జగన్ మాటలతో జిల్లాలో వైసీపీ నేతలు రెచ్చిపోతున్నారని వివేకా హత్య కేసు సాక్షి దస్తగిరి అన్నారు. మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, తమ్ముడు అహ్మద్ బాషా అండతో.. రాయచోటిలోని జగన్ అనుచరులు భూకబ్జాలు చేశారని ఆరోపించారు. రాయచోటిలో జాఫర్‌బేగ్ అనే వ్యక్తి స్థలాన్ని అంజాద్ కబ్జా చేశారని పేర్కొన్నారు. కబ్జాపై జాఫర్‌బేగ్ కోర్టుకు వెళ్లగా ఆయనకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. దాంతో జాఫర్‌బేగ్‌పై వైసీపీ నాయకులు దాడి చేసి బెదిరించారని పేర్కొన్నారు. వైసీపీ హయాంలో నష్టపోయిన బాధితులను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని దస్తగిరి కోరారు. అయితే నిన్న వివేకా హత్య కేసు దర్యాప్తు పూర్తయినట్లు సుప్రీంకోర్టుకు సీబీఐ తెలిపింది. ఒకవేళ సుప్రీంకోర్టు ఆదేశిస్తే తదుపరి విచారణ కొనసాగిస్తామని చెప్పింది. కేసులో సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుణంగా ముందుకువెళ్తామని సీబీఐ వెల్లడించిన విషయం తెలిసిందే.




అమరావతి, ఆగస్టు 6: సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో పలు సంచలన నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. కొన్ని జిల్లాల పేర్లు మార్పు, పలు నియోజకవర్గాలు పక్క జిల్లాల్లో విలీన ప్రక్రియ ప్రతిపాదనలు నెల రోజుల్లో పూర్తి చేయాలని సీఎం ఆదేశించినట్లు సమాచారం. గత ప్రభుత్వం సృష్టించిన గందరగోళ పరిస్థితికి త్వరితగతిన తెరదించాలని మంత్రులకు సీఎం ఆదేశాలు ఇచ్చారు. దీనిపై ఇటీవలే మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటైనందున పని వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

**ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు..** ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈనెల 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం అమలుకు సిద్ధమైంది. అలాగే కొత్త బార్ పాలసీకి కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కొత్త బార్ పాలసీలో కల్లుగీత కార్మికులకు 10 శాతం షాపులు కేటాయించనుంది.

**సీఎం చంద్రబాబు ఆదేశాలు..** ఉచిత బస్సు ప్రారంభోత్సవంలో మంత్రులందరూ పాల్గొనాలని సీఎం అన్నారు. ఉచిత బస్సు ప్రారంభానికి ముందే ఆటో డ్రైవర్లతో భేటీ కావాలని.. ఆటో డ్రైవర్లతో మాట్లాడి వారికి తగిన సహాయం చేయాలని ఆదేశించారు. కల్లు గీత కార్మికుల షాపుల్లో బినామీలు వస్తే సహించేది లేదని హెచ్చరించారు. జిల్లాల పునర్విభజనలో లోపాలు, సరిహద్దు సమస్యలపై నెలరోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చారు. గత ప్రభుత్వం సృష్టించిన గందరగోళ పరిస్థితికి వెంటనే తెరదించాలని అన్నారు.




న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా అన్ని విమానాశ్రయాల భద్రతకు ముప్పు ఉందని నిఘా వర్గాలు హెచ్చరించడంపై అధికారులు అప్రమత్తమయ్యారు. అన్ని విమానాశ్రయాల్లో హైఅలర్ట్ ప్రకటించారు. సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2వ తేదీ మధ్య ఉగ్రవాదులు, సంఘ వ్యతిరేక శక్తుల నుంచి ప్రమాదం ఉండవచ్చని ఇంటెలిజన్స్ వర్గాలు హెచ్చరికలు చేయడంతో కేంద్ర పౌర విమానయాన భద్రతా బ్యూరో అన్ని విమానాశ్రయాలకు ఆగస్టు 4న అడ్వయిజరీలు జారీ చేసింది. తక్షణం ఎయిర్ పోర్టుల భద్రతను కట్టుదిట్టం చేయాలని ఆదేశించింది. ఎయిర్‌స్ట్రిప్ట్, హెలిప్యాడ్స్, ఫ్లైయింగ్ స్కూళ్లు, శిక్షణ సంస్థల్లో భద్రతను పటిష్టం చేయాలని సూచించింది. టెర్మినల్స్, పార్కింగ్ ఏరియాలు, పెరిమీటర్ జోన్లు, ఇతర సున్నితమైన ప్రాంతాల్లో పెట్రోలింగ్ పెంచుతూ 24 గంటలూ అప్రమత్తతను పాటించాలని హెచ్చరించింది కేంద్ర పౌర విమానయాన భద్రతా బ్యూరో. అలాగే స్థానిక పోలీసుల సమన్వయంతో సిటీసైడ్ సెక్యూరిటీ చర్యలనూ ఎయిర్‌పోర్ట్‌లు చేపట్టాలని సూచించింది. అంతర్జాతీయ, దేశీయ మార్గాల్లో పంపే మెయిల్ పార్సిళ్లను క్షుణ్ణంగా సోదా చేయాలని, సిబ్బంది, కాంట్రాక్టర్లు, విజిటర్లను కూడా తనిఖీలు చేయాలని అప్రమత్తం చేసింది. అనుమానాస్పదంగా వ్యక్తులు, లగేజీ కనిపిస్తే తక్షణమే సిబ్బంది దృష్టికి ప్రయాణికులు తీసుకువెళ్లాలని, సీసీటీవీ సిస్టమ్‌లతో నిరంతర నిఘా కొనసాగించాలని సూచించింది. ఎమర్జెన్సీ రెస్పాన్స్ బృందాలు, ప్రోటోకాల్స్‌ను సమీక్షించి, యాక్టివేట్ చేయాలని అడ్వయిజరీలో పేర్కొంది. ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్లు తప్పనిసరిగా స్పెషల్ ఎయిర్‌లైన్ పాసింజర్ సర్వీస్ కమిటీ సమావేశాలు జరపాలని సూచించింది.




# సంపాదకీయం

గురువారం 07-08-2025

## అప్ డేట్ కాకపోతే..ఇంటికే

ఉద్యోగాలు ఊడిపోతున్నాయి. లే-ఆఫ్స్ ఐటీ ఉద్యోగుల్లో వణుకుపుట్టిస్తున్నాయి. ఒక్క జూలై నెలలోనే 23 వేల 486 మంది ఉద్యోగులను ఐటీ కంపెనీలు ఉద్యోగాల నుంచి తొలగించాయి. అంతేకాదు.. 2025లో ఇప్పటివరకూ.. ఈ 7 నెలల వ్యవధిలో 112 ఐటీ కంపెనీలు 81 వేల 28 మందిని ఉద్యోగాల నుంచి తొలగించిందంటే ఐటీ ఉద్యోగుల పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. లే-ఆఫ్స్ చేసిన కంపెనీల్లో టెక్ దిగ్గజ కంపెనీలైన మెటా, గూగుల్, ఇంటెల్ కూడా ఉన్నాయి.టెక్ ఇంజినీర్లకు గడ్డు పరిస్థితి ఎదురవనుంది. అనేక టెక్ కం పెనీలు వేలాది మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికేందుకు సిద్ధమవుతున్నాయి. టీసీఎస్ మొదలుకొని ఇంటెల్, మైక్రోసాఫ్ట్, మెటా కంపెనీలు తమ ఉద్యోగులను తొలగించనున్నట్టు పేర్కొంది. మారుతున్న వ్యాపార అవసరాలు, కృత్రిమ మేధస్సు (ఏఐ)పై పెట్టుబడి, ఖర్చుల్ని తగ్గించుకునేందుకే ఈ నిర్ణ యం తీసుకుంటున్నట్టు తెలిపాయి. అయితే కొన్ని కంపెనీలు ఈ కోతల సామర్థ్యం, పునర్నిర్మాణంలో భాగంగా చేస్తున్నామని చెబుతున్నాయి.భారతీయ అతిపెద్ద టెక్ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్).. దాని వర్క్‌ఫోర్స్‌ను 2 శాతం మేర తగ్గించనుంది. దీనివల్ల టీసీఎస్‌లో 12వేల మంది తమ ఉద్యోగాలను కోల్పోను న్నారు. ఏఐ ఆధారిత ఉత్పాదకత లా భాలే లేఆఫ్స్‌కు కారణమని కంపెనీ పేర్కొంది.మైక్రోసాఫ్ట్ కూడా ఈ ఏడాది 15వేల మందిని తొలగించింది. దీంతో పాటు సరైన ప్రదర్శన చేయని మరో 2వేల మందికి కూడా కంపెనీ ఉద్వాసన పలికింది. మైక్రోసాఫ్ట్ ఏఐ మౌలిక సదుపాయాల కోసం దాదపుగా 80 బిలియన్ డాలర్లు ఖర్చు పెడుతోంది. దీంతో ఖర్చు ల్ని తగ్గించుకోవడానికి ఉద్యోగుల్ని తీసేస్తున్నట్టు తెలిపింది.ఇంటెల్ ఈ సంవత్సరంలో దాదాపు 24వేల మంది ఉద్యోగులకు ఉద్వాసన పలకాలని చూస్తోంది. జర్మనీ, పోలండ్‌కు చెందిన ప్రాజెక్టులను కూడా రద్దు చేసుకుంటున్నట్టు సమాచారం. చిప్ మేకర్ అయిన ఇంటెల్.. ఎన్విడియా నుంచి తీవ్ర పోటీ ఎదుర్కొంటుంది.ఈ ఏడాది ప్రారంభంలోనే మెటా తన వర్క్‌ఫోర్స్ నుంచి 5 శాతం మందిని తొలగించింది. తాజాగా కంపెనీలోని రియాలిటీ ల్యాబ్స్ విభాగంలో ఉద్యోగుల లేఆఫ్స్‌ను ప్రకటించింది. వీటితో పాటు జపాన్ టెక్ దిగ్గజం పానాసోనిక్ కూడా లేఆఫ్స్ జాబితాలో చేరిందిలా ఒకరిద్దరు కాదు.. వేలాది మందిని ఐటీ కంపెనీలు ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నాయి. "ప్రాజెక్టులు లేవు.. పనితీరు సరిగ్గా లేదు" అని పేర్కొంటూ సైలెంట్?లేఆఫ్స్ చేపడుతున్నాయి. ప్రాజెక్టులు, స్కిల్స్ లేవని చెబుతూ రిజైన్ చేయాలని బెంచ్?పై ఉన్న ఉద్యోగులపై ఒత్తిడి తెస్తున్నాయి. వాళ్లతో ఎలాగోలా రిజైన్ చేయించి, ఇంటికి పంపించి వేస్తున్నాయి. రానున్న రోజుల్లో ఈ లేఆఫ్స్?మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు.ఐటీ రంగాన్ని కుదిపేస్తున్న సైలెంట్ లేఆఫ్స్?కు ముఖ్య కారణం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అని? నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం ఐటీ రంగంలో ఏఐ వినియోగం పెరిగింది. మనుషులు చేయాల్సిన పనులు మొత్తం ఏఐ టూల్స్ చేస్తున్నాయి. దీంతో కంపెనీలు తమ ప్రొడక్షన్ ?కాస్ట్?ను తగ్గించుకోవడంలో భాగంగా ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఉద్యోగులను తొలగిస్తే జీతాల భారం తగ్గుతుందని భావిస్తున్నాయి.బెంచ్?పై ఉన్న ఉద్యోగులతో బలవంతంగా రాజీనామాలు చేయిస్తున్నాయి. ఐటీ కంపెనీల్లో ఏఐ కారణంగానే చాలా మంది ఉద్యోగాలు కోల్పోతున్నారని, రానున్న రోజుల్లో ఏఐ వాడకం మరింత పెరుగుతుందని నిపుణులు అంటున్నారు. ఐటీ రంగంలో నిలదొక్కుకోవాలంటే లేటెస్ట్ టెక్నాలజీని ఎప్పటికప్పుడు నేర్చుకోవాలని, స్కిల్స్ పెంచుకోవాలని సూచిస్తున్నారు. ఏఐ, రోబోటిక్స్, మెషిన్ ?లర్నింగ్, డేటా అనలిటిక్స్ ?వంటి కోర్సులు నేర్చుకున్నోళ్లకు ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉండే చాన్స్ ఉందని చెప్పారు.. ఖర్చులను తగ్గించుకు నేందుకు దాదాపు 10వేల మంది ఉద్యోగులను తొలగించేందుకు ప్లాన్ సిద్ధం చేసు కుంది. మరో వైపు ఫ్ట్ వేర్ ఇండస్ట్రీలో జరుగుతున్న పరిణామాల ప్రభావం కీలక రంగాలపై పడటం ఖాయంగా కనిపిస్తోంది. దక్షిణాదిలో యువత ఎక్కువగా అధిక ఆదాయం ఉన్నవారు సాఫ్ట్ వేర్ ఉద్యోగులే అవుతున్నారు. వారు పెట్టే ఖర్చులు, పెట్టుబడుల కారణంగానే చాలా రంగాల్లో దూకుడు కనిపిస్తోంది. ఇప్పుడు మెల్లగా సాఫ్ట్ వేర్ రంగంలో మార్పులు వస్తున్నాయి. ఈ క్రమంలో లే ఆఫ్స్ సీజన్ వచ్చేసింది. సాధారణంగా మాంద్యం వల్ల లే ఆఫ్స్ ప్రకటిస్తారు..కానీ ఇప్పుడు ఏఐ, ఆటోమేషన్ వల్ల తొలగింపులు జరుగుతున్నాయి.మాస్ లే ఆఫ్స్ కారణంగా ఉద్యోగుల్లో ఓ రకమైన భయం నెలకొంది. ఉద్యోగ భద్రత గండంగా మారడంతో దీర్ఘకాలిక పెట్టుబడులపై వారు వెనుకడుగు వేసే అవకాశం ఉంది. ముఖ్యంగా ఇళ్ల కొనుగోలు వంటి వాటిపై ఆలోచిస్తారు. ఇప్పటికే ఐటీ కారిడార్ ఉన్న హైదరాబాద్ వెస్ట్ లో రియల్ ఎస్టేట్ పరిస్థితి మెరుగుపడలేదు. మార్కెట్ కు మించి లగ్జరీ ప్రాజెక్టులు నిర్మించేస్తున్నారన్న అభిప్రాయం ఉంది. ఇప్పుడు ఇంకా డిమాండ్ తగ్గనుంది. సాఫ్ట్ వేర్ పరిశ్రమలో ఎంత పెద్దస్థాయిలో ఉన్నా.. సరే కాస్త ఆలోచిద్దామని అనుకునేవారి సంఖ్య పెరుగుతుంది.ఇతర రంగాల వారిపై ఈ లేఆఫ్‌ల ప్రభావం ఎంత ఉంటుందన్నదానిపై అంచనాలు లేవు. అయితే రియల్ ఎస్టేట్ మందగిస్తే ఇతర రంగాల్లోనూ వ్యాపారాలు మందగిస్తాయి. ఇప్పుడు ఆర్థిక వ్యవస్థ అంతా ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటుంది. ఎక్కడ బలహీనమైనా పరిస్థితి తారుమారవుతుంది. అందుకే.. కొంత కాలం ఇబ్బందికర పరిస్థితులు తప్పవన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ ధర్నా చేస్తోంది



కామారెడ్డి డిక్లరేషన్ కానే కాదు... ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషనే
బీసీలకు 5 శాతం పెంచి, ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు కల్పించే కుట్ర
బీసీ ముసుగులో ముస్లింలకు 100 శాతం రిజర్వేషన్లను అమలు చేసే కుట్ర
కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైంది
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తాం
బీసీలకు ఏ పార్టీ ఏం చేసిందో బహిరంగ చర్చకు సిద్ధం
50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎన్నడైనా బీసీని ప్రధాని చేశారా?
ఉమ్మడి ఏపీలో 48 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా?
రాష్ట్ర కేబినెట్ లో, నామినేటెడ్ పదవులను ఎంతమంది బీసీలకు ఇచ్చారో చర్చిద్దామా?
లోక్ సభ సభ్యుల్లో ఎంతమంది బీసీలకు సీట్లిచ్చారో సమాధానమివ్వగలరా?
మీరా బీసీల గురించి మాకు నీతులు చెప్పేది?
బీసీని ప్రధాని చేసిన ఘనత బీజేపీదే
ఎంపి బండి సంజయ్

న్యూఢిల్లీ ఆగస్టు 6, : ఈరోజు న్యూఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లింలకు 100 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకే జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తోందే తప్ప బీసీల కోసం కానేకాదని ఎంపి బండి సంజయ్ కుమార్ ధ్వజమెత్తారు. కామారెడ్డి డిక్లరేషన్ పై కాంగ్రెస్ మాట తప్పింది. మైనారిటీ ఓట్ల కోసం ముస్లిం డిక్లరేషన్ ను అమలు చేయాలనుకుంటోంది. బీసీలను ఘోరంగా మోసం చేస్తోంది. అందుకే కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైందని అన్నారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీలకు పూర్తిగా 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించింది. తీరా చూస్తే బీసీ బిల్లు పేరుతో అందులో 10 శాతం రిజర్వేషన్లను ముస్లింలకు కట్టబెట్టాలనుకుంటోంది. మిగిలిన 32 శాతం రిజర్వేషన్లను మాత్రమే బీసీలకు ఇవ్వాలనుకుంటోంది. వాస్తవానికి మోదీ ప్రభుత్వం ఇప్పటికే బీసీలకు 27 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తోంది. కాంగ్రెస్ తెచ్చిన బీసీ బిల్లువల్ల బీసీలకు ఒరిగేది 5 శాతం రిజర్వేషన్లు మాత్రమే. బీసీ బిల్లు ముసుగులో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు సిద్ధమయ్యరు. అసలు ఇది బీసీ డిక్లరేషన్ కానేకాదు. ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషన్ మాత్రమే. కామారెడ్డి డిక్లరేషన్ కు కాంగ్రెస్ తూట్లు పొడిచింది. బీసీలను వంచన చేస్తోందని ఆరోపించారు.పక్కా ప్లాన్ ప్రకారమే తెలంగాణలో మెజారిటీ హిందువులను మైనారిటీలుగా చేసే కుట్ర చేస్తోంది. ఎందుకంటే ముస్లింలకు 100 శాతం రిజర్వేషన్లను అమలు చేసి.. హిందువులను మైనారిటీలుగా చేసే కుట్రకు కాంగ్రెస్ పాల్పడుతోంది. ఈ విషయంలో మా లైన్ క్లియర్ గా ఉంది. అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం మత రిజర్వేషన్లకు విరుద్ధం. మొదటి నుండి ముస్లిం రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూనే ఉన్నాం. ఇకనైనా బీసీలకే పూర్తిగా 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తాం. లేనిపక్షంలో తప్పనిసరిగా ఈ బిల్లును అడ్డుకుని తీరుతాం. ఇట్లాంటి విష వృక్షాన్ని తెలంగాణలో అడ్డుకోకపోతే ఈ విష వృక్షం దేశమంతా విస్తరించే ప్రమాదముంది. తక్షణమే ముస్లిం రిజర్వేషన్లను తొలగించాలి. లేనిపక్షంలో కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పి తీరుతాం. బీసీ సామాజికవర్గంతోపాటు యావత్ హిందూ సమాజమంతా కాంగ్రెస్ పై తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అన్నారు. బీసీలపట్ల కాంగ్రెస్ మొసలి కన్నీరు కారుస్తోందే తప్ప చిత్తశుద్ధి లేనేలేదు. ఈ దేశాన్ని 50 ఏళ్లకుపైగా పాలించిన కాంగ్రెస్ పార్టీ ఒక్కసారైనా బలహీనవర్గాల వ్యక్తిని ప్రధానమంత్రిని చేసిందా? ఎమర్జెన్సీ అనంతరం దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ను ఛీత్కరిస్తే తెలంగాణలోని దళిత, బడుగు, బలహీనవర్గాల ప్రజలు మెదక్ నుండి ఇందిరాగాంధీని ఎంపీగా గెలిపించి ఆమెకు రాజకీయ పునర్జన్మ ప్రసాదిస్తే... గెలిచాక కూడా బీసీలకు ప్రధాని, ముఖ్యమంత్రి పదవులు ఇవ్వకుండా ఆ వర్గాల ప్రజలను అవమానించిన చరిత్ర కాంగ్రెస్ దే. 1989లో దేశమంతా కాంగ్రెస్ ఘోర ఓటమి పాలైతే ఉమ్మడి ఏపీ నుండి కాంగ్రెస్ కు 39 స్థానాలను తెలుగు ప్రజలు అందించారు. అట్లాగే 2004, 2009లోనూ కాంగ్రెస్ కు అత్యధిక సంఖ్యలో ఎంపీలను అందించిన తెలుగు ప్రజలను వంచించిన చరిత్ర కాంగ్రెస్ దే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో దాదాపు అర్ధశతాబ్దం పాటు రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ఒక్కరంటే ఒక్క బీసీనైనా ముఖ్యమంత్రిని చేసిందా? బూర్గుల రామక్రిష్ణారావు, నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి, పీవీ నర్సింహారావు, జలగం వెంగళ్రావు, మర్రి చెన్నారెడ్డి, భవనం వెంకట్రాంరెడ్డి, టంగుటూరు అంజిరెడ్డి, కోట్ల విజయభాస్కర్, నేదురుమిల్లి జనార్ధన్ రెడ్డి, వైఎస్.రాజశేఖరరెడ్డి, కొణిజేటి రోశయ్య, ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి వంటి అగ్రకులాలకు చెందిన వారికి మాత్రమే ముఖ్యమంత్రిగా అవకాశమిచ్చిన కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఎందుకు ఒక్కసారైనా అవకాశం ఇవ్వలేదో జంతర్ మంతర్ ధర్నా సాక్షిగా సమాధానమివ్వాలని డిమాండ్ చేస్తున్నా. ఈ దేశంలో తొలిసారి బీసీని ప్రధానిగా చేసిన ఘనత బీజేపీదే. బీసీ వ్యక్తికి మూడుసార్లు ప్రధానిగా కొనసాగే అవకాశం కల్పించిన పార్టీ బీజేపీ. కేంద్ర కేబినెట్ లో 27 మంది బీసీలకు, అనేక రాష్ట్రాల్లో బీసీలను ముఖ్యమంత్రులుగా చేసిన ఘనత భారతీయ జనతా పార్టీదే. దళిత, గిరిజన, మైనారిటీ వ్యక్తులకు అత్యున్నతమైన రాష్ట్రపతి పదవి అయ్యే అవకాశం బీజేపీ కల్పించిందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు.

## షాద్ నగర్ లో ఘనంగా ఆచార్య జయశంకర్ సార్ జయంతి వేడుకలు.

**తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయులు ఆచార్య జయశంకర్ సార్.**

**తెలంగాణ తలెత్తి నిలవాలంటే జయశంకర్ సార్ ఆశయాలు నెరవేరాలి.**

**మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్.**

షాద్ నగర్ ఆగస్టు 6, న్యూ సిటీ కాలనీలోని ఆచార్య జయశంకర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించిన బీఆర్ఎస్ శ్రేణులు.వాయిస్ ఓవర్.. తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయులు, తెలంగాణ ఉద్యమ మార్గదర్శకులు,స్వరాష్ట్ర సాధనలో ప్రత్యేక పాత్ర పోషించిన ఉద్యమకారులు, నేటితరం ప్రజానీకానికి ఆదర్శప్రాయులు ఆచార్య జయశంకర్ సార్ అని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ కొనియాడారు. ఆచార్య జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని షాద్ నగర్ మున్సిపాలిటీ న్యూ సిటీ కాలనీలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ... ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలు అన్ని రంగాలలో వెనుకబడి పోతున్నారని, నిధులు, నీళ్లు , నియమకాలలో తీవ్ర అన్యాయం జరుగుతుందనే విషయాన్ని గ్రహించిన ఆచార్య జయశంకర్ సార్ ఎలాగైనా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవాలనే దృఢ నిశ్చయంతో తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకులు అయ్యారని గుర్తు చేశారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా మాజీ సీఎం కేసీఆర్ తో పాటు లక్షలాదిమంది తెలంగాణ ఉద్యమకారులు, మేధావులతో కలిసి తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడపడంలో ఆయన పోషించిన పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. తెలంగాణ తలెత్తి నిలవాలంటే ఆచార్య జయశంకర్ సార్ ఆశయాలు నెరవేరాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ తొలి ఉద్యమ సమయంలో నాటి నుంచి స్వరాష్ట్రాన్ని సాధించుకునే అంతవరకు ఆయన పోరాటపటిమ నేటితరం నాయకులకు, ప్రజానీకానికి ఆదర్శనీయమని అభిప్రాయపడ్డారు. ఇడ్లీ సాంబార్ గో బ్యాక్, ముల్కీ నాన్ ముల్కీ అనే నినాదాలతో మొదటి దశ తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర లక్షలాదిమంది తెలంగాణ ప్రజలను జాగృతం చేసిందని చెప్పారు. మహా మేధావి అయిన ఆచార్య జయశంకర్ సార్ జయంతి సందర్భంగా అన్ని వర్గాల ప్రజలు ఘన నివాళులర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజవరప్రసాద్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ మార్కెట్ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మన్నె కవిత నారాయణ, పార్టీ అధ్యక్షులు నటరాజ్, లక్ష్మణ్ నాయక్, రాఘవేందర్ రెడ్డి, మాజీ లైబ్రరీ చైర్మన్ లక్ష్మీనరసింహ రెడ్డి, సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, నక్కల వెంకటేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భర్త అనుమానిస్తున్నాడని భార్య ఆత్మహత్య

కరీంనగర్కరీంనగర్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. భర్త అనుమానిస్తున్నడ నే కారణం తో తాను ఎవరితో మాట్లాడడం లేదని సెల్ఫీ విడియో తీసి బలవన్మరనానికి పాల్పడింది ఓ వివాహిత.దీంతో మృతురాలి అన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు పోలీసులు.కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తాడికల్ కు చెందిన శ్రావ్య రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలానికి చెందిన ధర్మతేజ్ ను ప్రేమించి 2020 లో వివాహం చేసుకుంది.వివాహం తర్వాత బోయినపల్లి లో భర్త తో ఉన్న శ్రావ్య కు బాబు జన్మించాడు అనంతరం ధర్మతేజ్ ఉపాధి నిమిత్తం దుబాయ్ కి వెళ్ళాడు. అప్పటి నుండి శ్రావ్య తాడికల్ గ్రామం లోని ఉంటుంది. కొద్ది రోజుల క్రితం నుండి ధర్మతేజ్ శ్రావ్య వేరే వారితో మాట్లాడుందంటూ శ్రావ్య ను మానసికం గా వేధిస్తున్నాడు. దీంతో మనస్థాపానికి గురైన శ్రావ్య ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది.మృతురాలి అన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు పోలీసులు.

# మున్సిపల్ జాగా కబ్జా

**జిల్లా కేంద్రంలో మున్సిపల్ భూమి అన్యక్రాంతం**

**వందకు పైగా షెడ్లు వేసి వ్యాపార సముదాల నిర్వహణ**

**పట్టించుకోని అధికారులు, పాలక వర్గాలు**

జగిత్యాల ఆగస్టు 6, జిల్లా కేంద్రంలో రోడ్డుకు ఆనుకొని ఉన్న మున్సిపల్ సర్కారు భూములు కబ్జాకు గురి అవుతున్నాయి , మొదట్లో చిరు వ్యాపారుల ముసుగులో పాగా వేసిన కొందరు క్రమంగా వాటిని తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు ఎటువంటి అనుమతులు లేకుండా ఏకంగా షెడ్ల నిర్మాణం చేపట్టి కొందరు సొంత వ్యాపారం చేసుకుంటుండగా మరి కొందరు అద్దె ఇస్తూ సొమ్ము చేసుకుంటున్నారు , ప్రతి నెల షాప్ విస్తీర్ణం బట్టి రూ 5 వేల నుండి 20 వేల వరకు అద్దె వసూలు చేస్తూ మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్నారు అక్రమ దారులకు రాజకీయ నాయకుల అండదండలు ఉండడంతో అధికారులు సైతం ఒత్తిళ్లకు తలొంగి అక్రమాల జోలికి వెళ్లడం లేదని విమర్శలు వెళ్ళు వెత్తుతున్నాయి మున్సిపల్ , ప్రభుత్వ స్థలాలలో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణాలు చేపట్టాలని పట్టణ ప్రజల డిమాండ్ చేస్తున్నారు దీంతో ఆయా ప్రభుత్వ శాఖలు భారీ ఆదాయం సమకూర్చుకునే అవకాశం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.×గొల్లపల్లి రోడ్డులో అక్రమంగా వ్యాపార సముదాయాలు జగిత్యాల పట్టణంలోని పాత బస్టాండ్ నుండి గొల్లపల్లి రోడ్డులో ఎడమవైపు రోడ్డు పక్కన ఉన్న షెడ్లని అక్రమంగా చేపట్టిన నిర్మాణం లేదన్న ఆరోపణలు ఉన్నాయి వీటి ద్వారా ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలుగుతుంది మరోవైపు ఇక్కడ తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేసుకున్న కొందరు అక్కడి నుంచి కదలడం లేదు టీ స్టాల్ బండ్ల దుకాణాలు కేఫ్ల నిర్వహణను వారు ఇలా చాలామంది చిరు వ్యాపారాలు అక్రమదారులకు ప్రతినెల అద్దె చెల్లిస్తున్నట్లు సమాచారం నిత్యం రాకపోకలతో రద్దీగా ఉండడం హాస్పిటల్ జోన్ కారణంగా అక్రమంగా వెలిసిన దుకాణాలతో రోడ్డు మరింత ఎరుకుగా మరి ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు అక్రమంగా వెలిసిన దుకాణాలతో రోడ్డు మరింత ఇరుకుగా మారి ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు ఆక్రమణకు గురైన దుకాణాలు ఖాళీ చేయడంతో పాటు మరోచోట స్టేట్ వండర్స్ కోసం ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు × మున్సిపల్ పార్కు స్థలం సైతం కబ్జా.. జగిత్యాలలోని కొత్త బస్టాండ్ ఇన్ గెట్ కు ఎదురుగా మున్సిపల్ పార్కు స్థలం సైతం కబ్జా కూరల్లో చిక్కుకున్నది ఇక్కడ ఉన్న మున్సిపల్ భూమిలో కొందరు వ్యక్తులు 20 వరకు షెడ్లు వేసి వారి ఆధీనంలో ఉంచుకుంటున్నారు జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత భూముల విలువ పెరగడంతో పాటు బస్టాండుకు సమీపముగా ఉండడం వ్యాపారానికి అడ్డాగా కావడంతో కబ్జాదారులు ఆక్రమించుకున్న దుకాణాలను అద్దెకు ఇస్తూ వేల రూపాయలు వసూలు చేసుకుంటున్నారు, ఒక సాధారణ వ్యక్తి విద్యుత్ మీటర్ కోసం దరఖాస్తు చేసుకుంటే ధూపత్రాలు లేదంటూ మీటరు ఇవ్వని విద్యుత్ అధికారులు ఆక్రమించిన షెడ్లకు, టేలాలకు ఏ విధంగా అనుమతి ఇచ్చారని పలువురు ప్రశ్నిస్తున్నారు ఇక్కడ షాపులు ఏర్పాటు చేసుకున్న కొందరు వ్యక్తులకు రాజకీయ నాయకుల అండదండలు ఉండడంతోనే అధికారులు ఆ భూముల జోలికి వెళ్లడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి×కమర్షియల్ కాంప్లెక్స్ లు నిర్మిస్తే భారీగా ఆదాయం జిల్లా కేంద్రంలో మున్సిపల్ భూములతో పాటు ఖాళీగా ఉన్న ఆర్టీసీ ఇతర రెవెన్యూ ,ఎండోమెంట్ ఇతర శాఖల భూములు పై కబ్జాకు గురి అయిన భూములను వెంటనే ప్రభుత్వం రక్షణ కల్పించాలని ప్రభుత్వం ఆక్రమణకు గురైన భూములన్ని వెంటనే స్వాధీనం చేసుకోవాలని ,ప్రజా ధనాన్ని గండి కొడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు : ఎంపీడీఓ గంగాధర్

సారంగాపూర్, ఆగస్టు 6 : ప్రభుత్వ నింబంధనల ప్రకారమే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని ఎంపీడీఓ చౌడారపు గంగాధర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఎంపీడీఓ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్దిదారులతో మాట్లాడి పనుల్లో వేగం పెంచాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఇండ్ల నిర్మాణాలు త్వరగా ప్రారంభించాలని.. ఇండ్ల నిర్మాణాలకు దశల వారిగా ప్రభుత్వం డబ్బులను లబ్దిదారుల ఖాతాల్లో వేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా



లబ్దిదారులకు ప్రభుత్వ నిబంధనలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి హేమలత, మాజీ వైస్ ఎంపిపి కొండ్రా రాంచందర్ రెడ్డి, కోటి రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, లింగన్న, నాయకులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలో పెరిగిన రియల్ ఎస్టేట్

విజయవాడ, ఆగస్టు 6, అమరావతి రాజధానినిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. చాలా రకాల ప్రాజెక్టుల పనులు ప్రారంభం అయ్యాయి. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు సైతం తమకు కేటాయించిన స్థలాల్లో నిర్మాణాలు ప్రారంభించేందుకు సిద్ధపడుతున్నాయి. మరోవైపు ప్రైవేటు కంపెనీలు సైతం తమ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నాయి. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం సైతం పార్లమెంటులో చట్టం చేసేందుకు సిద్ధపడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో అమరావతి రాజధానికి గతంలో ఎదురైన పరిణామాలు? భవిష్యత్తులో ఎదురు కాబోవని అంతా భావిస్తున్నారు. ఇటువంటి తరుణంలో అమరావతి రాజధాని లో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకోవడం విశేషం. పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ వ్యాపారులు అమరావతి వైపు వస్తున్నారు. ముఖ్యంగా




గుంటూరు తో పాటు కృష్ణా జిల్లాలో రియల్ ఎస్టేట్ రంగం ఊపందుకుంది. 2014లో అధికారంలోకి వచ్చింది తెలుగుదేశం పార్టీఅందరి అభిప్రాయంతో అమరావతిని రాజధానిగా ఎంపిక చేసింది. దీంతో అమరావతి రాజధాని ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు భారీగానే సాగాయి. పెద్ద ఎత్తున వెంచర్లు కూడా పడ్డాయి. అంతేకాదు హైదరాబాద్ సహా ఇతర ప్రాంతాల నుంచి కూడా అనేకమంది వచ్చి ఇక్కడ భూములు కొనుగోలు చేయడం ప్రారంభించారు. వెంచర్లలో ప్లాట్లను కూడా కొనుగోలు చేశారు. దీంతో అప్పట్లో రియల్ ఎస్టేట్ భారీ స్థాయిలో ముందుకు సాగింది. పొరుగు రాష్ట్రాలకు ధీటుగా ముందుకు సాగింది. కానీ 2019లో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత సీన్ మారింది. మూడు రాజధానుల అంశం తెరపైకి రావడంతో ఇక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం ప్రశ్నార్థకంగా మారింది. కనీస కార్యకలాపాలు నిలిచిపోవడంతో అమరావతి అటవీ ప్రాంతంగా మారిపోయింది. రియల్ ఎస్టేట్ రంగం అమాంతం పడిపోయింది. ఆ రంగంలో పెట్టుబడులు పెట్టినవారు తీవ్రంగా నష్టపోయారు.వాస్తవానికి జగన్ మోహన్ రెడ్డి సైతం అమరావతి రాజధానిని కొనసాగిస్తారని అంతా భావించారు. కానీ ఆయన అనూహ్యంగా చంద్రబాబును దృష్టిలో పెట్టుకుని మూడు రాజధానులు అంశాన్ని తెరపైకి తెచ్చారు. 2020లో మూడు రాజధానుల ప్రతిపాదన చేయడంతో ఒక్కసారిగా అమరావతిలో రియల్ ఎస్టేట్ పడిపోయింది. ఆ తరువాత వ్యాపార వర్గాలు హైదరాబాదును ఎంచుకోవడంతో అక్కడి ప్రభుత్వం వ్యాపారులను స్వాగతించింది. అప్పట్లోనే ఏపీలో జగన్ ఉంటే తమ వ్యాపారాలు బాగుంటాయని తెలంగాణ పాలకులు వ్యాఖ్యానించే పరిస్థితి వచ్చింది. గత ఐదు సంవత్సరాల్లో అమరావతిలో ఒక్క ఇటుక కూడా వెయ్యలేదు. దీంతో దాదాపు 50 వేల ఎకరాల భూములు అడవిలా మారిపోయాయి. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే అక్కడ జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టింది. వాస్తవానికి టీడీపీ కూటమి వచ్చిన వెంటనే రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందుతుందని అంతా భావించారు. అయితే హైదరాబాదులో రియల్ ఎస్టేట్ రంగం విస్తృతికి అక్కడి ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టింది. దీంతో తొలి ఏడాదిలో అమరావతి వైపు రియల్ ఎస్టేట్ వ్యాపారులు చూడలేదు. దీనిని గుర్తించిన సీఎం చంద్రబాబు అమరావతిని విస్తరించి ప్రయత్నాలను చేసి చూపించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులను ఆకర్షించే ప్రయత్నం చేశారు. ప్రస్తుతం అమరావతిలో ఎక్కడ చూసినా రియల్ ఎస్టేట్ వ్యాపారులు, వెంచర్లు భారీ ఎత్తున కనిపిస్తున్నాయి. వందలాది, వాహనాలు యంత్రాలు, కార్మికులు, ఉద్యోగులతో కళకళలాడుతూ కనిపిస్తోంది. ప్రస్తుతం తుళ్లూరు, వెంకటాయపాలెం, మంగళగిరి ప్రాంతాల పరిధిలో రోజుకు కనీసం 20 నుంచి 30 రియల్ ఎస్టేట్ వ్యాపారానికి సంబంధించిన లావాదేవీలు జరుగుతున్నట్లు అధికారిక వర్గాలు చెబుతున్నాయి. మొత్తానికైతే అమరావతిలో రియల్ ఎస్టేట్ రంగం ఊపందుకోవడం విశేషం.

# గేమ్ ఛేంజర్ గా సూపర్ సిక్స్

విజయవాడ, ఆగస్టు 6,ఆయన అభివృద్ధి జపమే చేస్తారు. సంక్షేమాన్ని బ్యాలెన్స్ చేయలేరు. సాధ్యం కాని హామీలిచ్చారు. బాబు షూరిటీ..మోసం గ్యారెంటీ అంటూ గగ్గోలు పెట్టింది అపోజిషన్. కానీ ఫస్ట్ టైమ్ టీడీపీ హిస్టరీలోనే కాదు..సీఎంగా చంద్రబాబు ట్రాక్ రికార్డులోనూ..ఈసారి సంక్షేమానికి టాప్ ప్రయారిటీ ఇస్తున్నారు. పలానా స్కీమ్ అమలు అంత ఈజీ కాదు. ఏం చేసినా ఇంప్లిమెంట్ చేయలేరన్న భావించిన పథకాలను కూడా ఒక్కొక్కటి ఇచ్చుకుంటూ పోతున్నారు చంద్రబాబు. చంద్రబాబు అంటే ఓన్లీ డెవలప్‌మెంట్ మాత్రమేనని ఉండే ట్యాగ్‌లైన్‌ను మార్చేస్తున్నారు. ఆడా ఉంటా..ఈడా ఉంటా అన్నట్లుగా ఇటు అభివృద్ధి..అటు సంక్షేమం రెండూ చేస్తా అంటున్నారు. రెండింటిని బ్యాలెన్స్ చేస్తానని చేతలతో ప్రూవ్ చేస్తున్నారు సీఎం చంద్రబాబు. అపోజిషన్ విమర్శలకు అమలుతోనే సమాధానం చెబుతూ వస్తున్నారు.అస్సలు అమలు చేయలేరు. సాధ్యం కాదు. ఖజానా ఖాళీగా ఉంది. ఈ స్కీమ్ అమలు చేయాలంటే అన్ని కోట్లు కావాలి. ఆ స్కీమ్ ఇంప్లిమెంట్ చేయాలంటే ప్రభుత్వ ఆస్తులు అమ్మినా సరిపోవు అంటూ..ఎక్కడా లేని లెక్కలన్నీ వేసింది అపోజిషన్. పైగా బాబు అంటే అభివృద్ధి పేరుతో కాలం వెళ్లదీస్తారు తప్ప..సంక్షేమం జోలికి వెళ్లరని..పేదోడికి సాయం చేయడం ఆయన డిక్షనరీలోనే లేదని గాయిగత్తర లేపింది వైసీపీ. కానీ తనకంటూ ఓ స్టైల్ ఉందని.. అసాధ్యాన్ని సుసాధ్యం చేయడమే తన స్పెషాలిటీ అంటూ సంక్షేమానికి టాప్ ప్రయారిటీ ఇస్తున్నారు సీఎం చంద్రబాబు.టీడీపీ హిస్టరీలోనే అతి పెద్ద సంక్షేమ పథకం తల్లికి వందనం స్కీమ్‌తో ప్రతి ఇంటికి చేరువైంది కూటమి సర్కార్. ఆ తర్వాత అమలు సాధ్యం కాదని..రైతులకు సాయం చేయలేరని నమ్ముకున్న వైసీపీకి మరోసారి షాక్ ఇచ్చారు సీఎం చంద్రబాబు. ఏకంగా అన్నదాత సుఖీభవ స్కీమ్‌ను ఇంప్లిమెంట్ చేసి రైతు రాజ్యంగా చెప్పుకుంటున్నారు. అధికారంలో వచ్చిన తొలినాళ్లలోనే పెన్షన్‌ను 4వేలకు పెంచి ప్రతీ నెల ఫస్ట్‌నే ఇస్తున్నారు.ఈ మూడు స్కీమ్స్ విషయంలో అపోజిషన్‌తో పాటు అందరి అంచనాలను చంద్రబాబు తలకిందుకులు చేశారనే చెప్పాలి.




వృద్దులు, వికలాంగులకు పెన్షన్లు ఇచ్చి పేదలకు దగ్గరైంది కూటమి సర్కార్. ఇక తల్లికి వందనమే తమ ఆయుధమకున్న వైసీపీకి..ఆ స్కీమ్ ఇంప్లిమెంట్‌తో తన థర్టీ ఇయర్స్ ఎక్స్‌పీరియన్స్ ఏంటో చూపించారు చంద్రబాబు. నీకు పదిహేను..నీకు పదిహేను..నీకు పదిహేను..అంటూ వైసీపీ అధినేతతో సహా ఆ పార్టీ నేతలు చేసిన విమర్శలకు ఆన్సర్ ఇచ్చేసింది కూటమి సర్కార్. ట్రోలింగ్స్‌కు, అపోజిషన్ అటాక్‌కు అసలు సిసలు సమాధానం స్కీమ్ అమలుతోనే ఇచ్చినట్లు అయింది.అయితే సంక్షేమ పథకాలను చంద్రబాబు అమలు చేయరు, ఆయనకు ఆ ట్రాక్ రికార్డు అన్నది లేదంటూ విపక్ష వైసీపీ పదే పదే చేసిన విమర్శలకు సరైన బదులునే చంద్రబాబు ఇచ్చారని అంటున్నారు. దేశంలోనే ఎక్కడా ఎవరూ చేయని విధంగా ఆ మాటకు వస్తే టీడీపీ చరిత్రనే తిరగరాసేలా పెద్ద పెద్ద స్కీమ్‌లను ఇంప్లిమెంట్ చేసి చూపిస్తున్నారని అంటున్నారుమామూలుగా అయితే అధికార పక్షం హామీలు అమలు చేయకపోతేనే అపోజిషన్‌కు అస్త్రంగా మారే అవకాశం ఉంటుంది. అలా చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తమకు ఈజీగా దొరికిపోతారనుకున్న వైసీపీకి ఒక్కో స్కీమ్ ఇంప్లిమెంట్‌తో ఝలక్ ఇస్తున్నారు చంద్రబాబు. అభివృద్ధికే బాబు అంబాసిడర్ అని అనుకునే వారికి సంక్షేమానికి కూడా తాను అసలైన చిరునామా అని అనిపించుకుంటున్నారన్న చర్చ జరుగుతోంది.ప్రతిపక్షానికి ఎజెండా లేకుండా.. అస్త్రాలన్నింటినీ లాగేసుకుంటున్నారు చంద్రబాబు. దీంతో వైసీపీ కూడా రూట్ మార్చిందంటున్న చర్చ జరుగుతోంది. ప్రభుత్వం పథకాలు ఇవ్వడం లేదన్న విమర్శల కంటే..తమ నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారని..రాజకీయంగా వేధిస్తున్నారని..రాష్ట్రంలో శాంతిభద్రతలు లేకుండా పోయాయని వైసీపీ కొత్త రాగం అందుకుందన్న టాక్ వినిపిస్తోంది.తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ స్కీమ్‌ల అమలుతో కూటమి సర్కార్‌పై పాజిటివ్ టాక్ పెరుగుతుందనే చెప్పొచ్చు. అసలు ఇవ్వరన్న ప్రచారం నుంచి ఇస్తారన్న ప్రచారం దాకా..ఇచ్చేవరకు తీసుకొచ్చిన పథకాలు..ప్రతీ ఇంటికి చేరుతున్నాయంటున్నారు. దీంతో వైసీపీ మరో దారిలో కూటమిని పబ్లిక్‌లో నెగెటివ్ చేసే స్కెచ్ వేసిందన్న టాక్ నడుస్తోంది.అయితే చంద్రబాబు మాత్రం సంక్షేమానికి ఇస్తున్న ప్రయారిటీ చూస్తుంటే..ఇదో పెద్ద ప్లానే వేశారన్న చర్చ అయితే నడుస్తోంది. స్కీమ్‌ల విషయంలో జనం నుంచి వ్యతిరేకత రాకముందే ఓ పథకాన్ని అమలు చేసుకుంటూ పోతున్నారు. ఇక చంద్రబాబుకు ఆల్రెడీ అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ అన్న పేరు ఉండే ఉంది. అటు అభివృద్ధి, అటు సంక్షేమం రెండూ బ్యాలెన్స్ చేస్తుండటంతో..ఇప్పుడున్న పరిస్థితుల్లో కూటమి హవాకు ఢోకా ఉండకపోవచ్చన్న టాక్ వినిపిస్తోంది. అయితే వైసీపీ మాత్రం స్కీమ్‌ల ఇంప్లిమెంట్‌లో లూప్‌హోల్స్ వెతికే పనిలో పడింది

# ఆగస్టు 19నుంచి పీ4

తిరుపతి, ఆగస్టు 6, ఏపీ ప్రభుత్వం మరో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది. ఆగస్ట్ 19 నుంచి ఏపీలో పీ-4 కార్యక్రమం అమలు కానుంది. ఈ విషయాన్ని సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. పీ-4 కార్యక్రమం కింద ఇప్పటికే మార్గదర్శులు, బంగారు కుటుంబాల ఎంపిక ప్రక్రియ జరుగుతోంది. ఇప్పటి వరకూ సుమారుగా లక్ష మంది మార్గదర్శులను, 9 లక్షల 37 వేల బంగారు కుటుంబాలను ఏపీ ప్రభుత్వం గుర్తించింది. అయితే మార్గదర్శుల ఎంపికలో బలవంతం లేదని చంద్రబాబు స్పష్టం చేశారు.ఆగస్ట్ 19 నుంచి ఆంధ్రప్రదేశ్‌లో కొత్త కార్యక్రమం అమల్లోకి రానుంది. ఆగస్ట్ 19 నుంచి పీ-4 కార్యక్రమం అమలు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. పీ-4 కార్యక్రమం అమలుపై సీఎం నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సమీక్ష నిర్వహించారు. సచివాలయం వేదికగా జరిగిన సమీక్షా సమావేశంలో సీఎంతో పాటుగా ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేదరిక నిర్మూలన కోసం ఏపీ ప్రభుత్వం చేపట్టిన పీ-4 కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని చంద్రబాబు అన్నారు. పీ4 కార్యక్రమం కింద బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలను కల్పించడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని వివరించారు. అలాగే మార్గదర్శుల ఎంపికలో వ్యతిరేకత రాకుండా చూడాలని చంద్రబాబు సూచించారు.మరోవైపు పీ-4 కార్యక్రమం కింద సంపన్న వర్గాలలోని తొలి 10 శాతం మంది.. అట్టడుగున ఉన్న 20 శాతం వర్గాలను దత్తత తీసుకుని వారి అభివృద్ధికి తోడ్పడటమే దీని ముఖ్య ఉద్దేశం. దత్తత తీసుకునే వారిని మార్గదర్శులు అని.. పేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా పేర్కొంటారు. అయితే మార్గదర్శుల ఎంపిక పూర్తిగా స్వచ్ఛందంగానే జరుగుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు. మార్గదర్శులుగా మారాలని ఎక్కడా ఎవరినీ బలవంతం చేయొద్దని అధికారులను ఆదేశించారు. మంచి పనులను అడ్డుకునేందుకు కొంతమంది ప్రయత్నిస్తారని.. ప్రజలలో వ్యతిరేకత తెచ్చేందుకు ప్రయత్నిస్తారని చంద్రబాబు చెప్పుకొచ్చారు. అప్పట్లో జన్మభూమి, శ్రమదానం చేపట్టిన సమయంలోనూ ఇలాంటి సమస్యలు ఎదుర్కొన్నట్లు చంద్రబాబు గుర్తు చేశారు.మరోవైపు బంగారు కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై చంద్రబాబు స్పష్టత ఇచ్చారు. బంగారు కుటుంబాలకు యథాతథంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి అందుతుందని.. అలాగే పీ-4 కార్యక్రమం కింద అదనపు సాయం అందిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 9,37,913 బంగారు కుటుంబాలను ఎంపిక చేసినట్లు చంద్రబాబు తెలిపారు.

# శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

తిరుమల,తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపి విరామ సమయంలో సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్., కర్ణాటక హోంమంత్రి పరమేశ్వర., ప్రముఖ సినీ నటి రమ్యకృష్ణ వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా? ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

# రజక వృత్తి దారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి




కాకినాడ, ఆగస్ట్ 6 రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రజకులకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం డిమాండ్ చేసింది. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో హామీలు ఇచ్చిన విధంగా రజకులకు రక్షణ చట్టం, కార్పొరేషన్ ద్వారా రుణాలు, 50 సంవత్సరాలు దాటిన వారికి పింఛను, ఖాళీగా ఉన్న ధోబి పోస్టులు భర్తీ చేయాలని, వృత్తి చేసుకొనే రజకుడికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటివి హామీ ఇచ్చిందని వీటిని తక్షణమే అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం భాస్కరయ్య డిమాండ్ చేశారు. బుధవారం కాకినాడ సంజయ్ నగర్ ప్రాంతంలో ఉన్న రాజీవ్ గృహకల్ప వద్ద ఇటీవల మృతి చెందిన రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి కొజ్జవరపు మాణిక్యం సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సభకు హాజరైన భాస్కరయ్యతోపాటు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వృత్తిదారుల సంఘాల కన్వీనర్ ఎం రాజశేఖర్ ప్రసంగించారు. తూర్పుగోదావరి జిల్లాలో మాణిక్యం సమావేశాలు, సభలను ఏర్పాటు చేయడంలో కీలకపాత్ర పోషించారన్నారు. గత చాకలి ఐలమ్మ, సత్తెనపల్లి రామకృష్ణల ఆశయ సాధనతో రజకుల హక్కులు, ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు కోసం కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. నెల్లూరులో జరగనున్న శిక్షణ తరగతులకు మాణిక్యం పేరు పెడదామని అలాగే పశ్చిమగోదావరిలో జరిగే సమావేశాల్లో సంతాపం తీర్మానం చేస్తామన్నారు. మాణిక్య మృతి వృత్తిదారుల సంఘంనకు చాలా తీరని లోటని భాస్కరయ్య, రాజశేఖర్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి కోనేటి రాజు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి మడక రాజులు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన ఫోటోకు నివాళులర్పించి సంతాప వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు పాకలపాటి సోమరాజు, కొజ్జవరకు సత్యనారాయణ, పోలిపల్లి చిన్న శ్రీను, కనకరాజు, ఏవిడి మెంటారావు, చెల్లూరి లోవ, మాణిక్యం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్ట్ 25 నుంచి ఏపీలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

నెల్లూరు, ఆగస్టు 6,ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్య గమనిక.. ఏపీలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ఆగస్ట్ 25వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఏపీ ప్రభుత్వం జారీ చేసే స్మార్ట్ రేషన్ కార్డు మీద రేషన్ కార్డు నంబరు, రేషన్ షాపు నంబరు.. వెనుక వైపున కుటుంబ సభ్యుల వివరాలు ముద్రిస్తారు. రేషన్ డీలర్ల దగ్గర ఉన్న ఈ-పోస్ యంత్రాల సహాయంతో స్మార్ట్ రేషన్ కార్డు మీద ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే.. ఆ కుటుంబానికి సంబంధించిన వివరాలు, రేషన్ సరుకుల వినియోగ వివరాలు తెలుస్తాయి. మరోవైపు రాష్ట్రంలోని కోటి 46 లక్షల కుటుంబాలకు ఆగస్ట్ 25 నుంచి ఆగస్ట్ 31 వరకూ స్మార్ట్ రేషన్ కార్డులు ఉచితంగా పంపిణీ చేయనున్నారు.ఈ విషయాన్ని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఇప్పటికే రేషన్ కార్డులు ఉన్నవారితో పాటుగా.. కొత్తగా బియ్యం కార్డులు పొందుతున్న వారికి కూడా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నారు. ఆగస్ట్ 25వ తేదీ నుంచి ఏపీలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ జరగనుంది. స్మార్ట్ రేషన్ కార్డుల మీద ఎలాంటి రాజకీయ నేతల ఫోటోలు ఉండవని.. కేవలం కుటుంబసభ్యుల వివరాలు, కుటుంబ యజమాని ఫోటో మాత్రమే ఉంటాయని మంత్రి నాదెండ్ల మనోహర్ వివరించారు. ఇక స్మార్ట్ రేషన్ కార్డులు ఏటీఎం కార్డుల సైజులో ఉంటాయి. దీంతో ఎక్కడికైనా జేబులో పెట్టుకుని తీసుకెళ్లేందుకు వీలవుతుంది.ఏపీ ప్రభుత్వం జారీ చేసే స్మార్ట్ రేషన్ కార్డు మీద రేషన్ కార్డు నంబరు, రేషన్ షాపు నంబరు.. వెనుక వైపున కుటుంబ సభ్యుల వివరాలు ముద్రిస్తారు. రేషన్ డీలర్ల దగ్గర ఉన్న ఈ-పోస్ యంత్రాల సహాయంతో స్మార్ట్ రేషన్ కార్డు మీద ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే.. ఆ కుటుంబానికి సంబంధించిన వివరాలు, రేషన్ సరుకుల వినియోగ వివరాలు తెలుస్తాయి. మరోవైపు రాష్ట్రంలోని కోటి 46 లక్షల కుటుంబాలకు ఆగస్ట్ 25 నుంచి ఆగస్ట్ 31 వరకూ స్మార్ట్ రేషన్ కార్డులు ఉచితంగా పంపిణీ చేయనున్నారు.భారీగా సుంకాలు పెంచుతానని మరోసారి బెదిరింపులుమరోవైపు మే 7వ తేదీ నుంచి కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. అలాగే మార్పులు, చేర్పుల కోసం అవకాశం కల్పించారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని ప్రభుత్వం చెప్తోంది. ఇక కొత్త రేషన్ కార్డు దరఖాస్తు స్టేటస్ చెక్ చేసుకోవడానికి కూడా ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. ఇందుకోసం ఏపీ సేవా పోర్టల్ అధికారిక వెబ్‌సైట్ సందర్శించాలి. ఈ సైట్‌ను ఓపెన్ చేసి.. హోమ్ పేజీలో ఉన్న ఆ తర్వాత రేషన్ కార్డు దరఖాస్తు చేసిన సమయంలో ఇచ్చిన నంబర్‌ను నమోదు చేయాలి. ఆ తర్వాత కింద క్యాప్చాను నమోదు చేసి సెర్చ్ మీద క్లిక్ చేస్తే రేషన్ కార్డు స్టేటస్ కనిపిస్తుంది. రేషన్ కార్డు దరఖాస్తు ఏ దశలో ఉందనే వివరాలు తెలియటంతో పాటుగా.. పెండింగ్ ఉంటే.. ఎవరి వద్ద పెండింగ్‌లో ఉందో తెలుస్తుంది. అలాగే మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కూడా రేషన్ కార్డు స్టేటస్ తనిఖీ చేసుకునే వీలుంది.

# స్కిల్లింగ్ డ్రైవ్ లో 250కు పైగా కంపెనీలు

ఒంగోలు, ఆగస్టు 6,దేశంలోనే అతిపెద్ద రెన్యువబుల్ ఎనర్జీ స్కిల్లింగ్ డ్రైవ్ గా ఇది రికార్డులకెక్కబోతుండటం విశేషం. ఈ స్కిల్లింగ్ డ్రైవ్ లో 250కు పైగా కంపెనీలు భాగస్వామ్యం కాబోతున్నాయి. గ్రీన్ ఎనర్జీ.. శక్తి వనరుల విషయంలో ప్రపంచ వ్యాప్తంగా విప్లవాత్మక మార్పులు జరుగుతున్న రోజులివి. పునరుత్పాదక శక్తి వనరులపై ప్రపంచం ఆధారపడుతోంది. అదే సమయంలో గ్రీన్ ఎనర్జీ కూడా సరికొత్త ఒక విప్లవానికి నాంది పలుకుతోంది. ఈ గ్రీన్ ఎనర్జీ విషయంలో ఏపీ ముందు వరుసలో ఉండటం విశేషం. ఇందులో భాగంగానే తాజాగా స్కిల్లింగ్ డ్రైవ్ నిర్వహణకు ఏపీని ఎంపిక చేసుకున్నారు. సౌర, పవన శక్తికి నైపుణ్య హబ్ గా ఏపీ అనే నినాదంతో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్, స్వనీతి ఇనీషియేటివ్ సంస్థ సంయుక్త భాగస్వామ్యంతో ఈ డ్రైవ్ ను నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో హై-ఇంపాక్ట్ ప్యానెల్ డిస్కషన్స్ జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. సోలార్, విండ్ పవర్ పరిశ్రమలకు చెందిన దిగ్గజాలు, శిక్షణ సంస్థలు, ప్రభుత్వ ప్రతినిధులు ఇందులో పాల్గొంటారు. డిమాండ్ ఆధారిత, పరిశ్రమల అవసరాలకు తగ్గ వర్క్ ఫోర్స్ అభివృద్ధికి రోడ్‌మ్యాప్ ను వారు రూపొందిస్తారు. ప్రైవేట్ సెక్టార్ గ్రీన్ స్కిల్లింగ్ టాస్క్‌ఫోర్స్ ను కూడా ప్రారంభిస్తారు. వర్క్ ఫోర్స్ కి డిమాండ్ ప్రపంచ వ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీకి డిమాండ్ పెరుగుతోంది, దీంతో ఈ రంగంలో నిపుణులైన ఉద్యోగులకు కూడా డిమాండ్ ఉంది. అందుకే డిమాండ్ ఉన్న ఈ రంగంలో పరిశ్రమల ఏర్పాటుతోపాటు, దానికి అవసరమైన నిపుణులను తయారు చేసేందుకు ఏపీ ప్రభుత్వం చొరవ తీసుకుంటోంది. వారికి అవసరమైన శిక్షణ ఇచ్చేందుకు స్కిల్లింగ్ డ్రైవ్ నిర్వహించేందుకు సిద్ధమైంది. గ్రీన్ ఎనర్జీ కంపెనీలు కూడా ఇందులో భాగస్వాములు కావడం విశేషం. గ్రీన్ ఎనర్జీ రంగానికి అవసరమైన నిపుణుల కొరత లేకుండా చేసేందుకు కంపెనీలు చొరవ చూపుతున్నాయి. ఆ చొరవకు ఏపీ ప్రభుత్వం ప్రోత్సాహాన్నిస్తోంది.

## 9వ తేదీ శనివారం శ్రీ హయగ్రీవ జయంతి శ్రావణ పౌర్ణమి సందర్భంగా సూర్య దేవాలయంలో శ్రీ లక్ష్మీ హయగ్రీవ హోమము..




విభారే న్యూస్ కర్నూలు జిల్లా ప్రతినిధి ఆగష్టు 06..శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి వారి దివ్య ఆశీస్సులతో శ్రీ సూర్య నారాయణ స్వామి దేవాలయం లో శ్రీహయగ్రీవ జయంతి శ్రావణ పౌర్ణమిని పురస్కరించు కునిశ్రీ లక్ష్మి హయగ్రీవ హోమము.. నిర్వహించబడును.పిల్లలచదువులు, జ్ఞానము, ఉన్నత విద్య, ఉత్తమ ఉద్యోగం కొరకు శ్రీ సరస్వతి. శ్రీ లక్ష్మీ హయగ్రీవ స్వామి వారి అనుగ్రహం కొరకు మన దేవాలయంలో 9/08/2025,శనివారం ఉదయం 9 00.గంటల నిమిషాలకు.శ్రీ లక్ష్మి హయగ్రీవ హోమం నిర్వహించబడునుపై హోమ సేవా కైంకర్యంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరుహోమంలో పాల్గొనే భక్తులు సాంప్రదాయ దుస్తుల్లో రాగలరు.కావున ఈ కార్యక్రమంలో పాల్గొనదలచినటువంటి భక్తులు మీయొక్క గోత్రనామములు నమోదు చేసుకోగలరు. హోమం రుసుము: రూ॥ 516 /-.సంప్రదించవలసిన నంబర్లు.. 63006 54954798101 2787దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబర్.. 8896123777ఆఫీసు ల్యాండ్ ఫోను నెంబరు..08518-234388

## 08.08.2025 న సూర్య దేవాలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతం..



విభారేన్యూస్కర్నూలుజిల్లా ప్రతినిధి ఆగష్టు06..08.08.2025 శ్రావణ మాసం మూడవ శుక్రవారం వరలక్ష్మీ వ్రత పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య నారాయణ స్వామి దేవాలయంలో ఉదయం10గంలకుసామూహిక వర లక్ష్మీవ్రతముజరు పబడును.(వ్రతవ ుచేసుకొనదలచిన భక్తులు పంచామృతాలు,పండ్లు,పూలు,టెంకాయలు తెచ్చుకొనగలరు. )వ్రతమునకు:-250/-సంప్రదించవలసిన నెం :- డి.లక్ష్మీనరసింహ శర్మ.. 800877 4086 దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు. .8896123777. ఆఫీసు ల్యాండ్ ఫోను నెంబరు. .08518 -234388..


## శ్రీ జంబులమ్మ దేవి ఆలయం కు సీసీ కెమెరాలు విరాళం... - మాచాని నాగేష్ దాతృత్వం...



ఎమ్మిగనూరు ఆగష్టు 6 విభారే న్యూస్..పట్టణంలోని సోగనూరు రోడ్డు లో ఉన్న శ్రీ జంబులమ్మ దేవి ఆలయం కు ఎమ్మిగనూరు పట్టణానికి చెందినమచాని నాగేష్ సీసీ కెమెరాలు ను విరాళంగా అందజేసీ దాతృత్వాన్ని చేస్తున్నారు.బుధవారం స్థానిక శ్రీ జంబులమ్మ దేవి ఆలయంలో ఆలయ కమిటీ ధర్మకర్త, మాజీ కౌన్సిలర్,మాజీ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ తట్టే బుడ్డప్ప సమక్షంలో దాత మాచాని నాగేష్ సీసీ కెమెరాలు కొనుగోలు కు అయ్యే ఖర్చు నగదు ను అందజేశారు.ఈ సందర్భంగా తట్టే బుడ్డప్ప మాట్లాడుతూ శ్రీ జంబులమ్మ దేవి ఆలయం లో ఇటీవల కొందరు గుర్తు తెలియని వారు హుండీపగలగొట్టి చోరీ కు పాల్పడ్డారు. ఆలయం రక్షణ కు నాగేష్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు డబ్బులు ఇవ్వడం సంతోషకంగాఉంది.అలాగేఎమ్మిగనూరుపట్టణకానిస్టేబుల్గొల్ల మద్దిలేటి కూడా2 వేల రూపాయలు విరాళం ఇచ్చినట్లు తెలిపారు.వీరందరికీ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మందుగుండు నీలకంఠప్ప, బుగుడే తిమ్మప్ప, సాయ శ్రీనివాసులు, తట్టే ఆదినారాయణ, తట్టే అనిల్ కుమార్, తట్టే పార్వతమ్మ, దుష్యంత్, పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే..!

తుగ్గలి, ఆగస్టు6 మండల పరిధిలోని మీటే తండా గిరిజన గ్రామానికి చెందిన స్థానిక వైయస్సార్సీపి యువ నాయకులు ఎంపీటీసీ సభ్యులు రాందాస్ నాయక్ కుమార్తె వివాహానికి ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ హాజరై మండలంలోని పలువురు వైయస్సార్సీపీ శ్రేణులతో కలిసి బుధవారం నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి అభినందనలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షుడు జిట్టా నాగేష్ యాదవ్, వాలంటీర్స్ విభాగం జిల్లా అధ్యక్షుడు శభాష్ పురం గ్రామానికి చెందిన ఆ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ రాచపాటి హనుమంతు, జెడ్పిటిసి సభ్యులు పులికొండ నాయక్, మాజీ జెడ్పిటిసి సభ్యులు నారాయణ నాయక్, స్థానిక వైయస్సార్ సిపి నాయకులు భీమానాయక్, కృష్ణ నాయక్, ఉప్పర్లపల్లి గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వం మోసం చేస్తే గడప గడపకూ పోరాటమే...

**- హెచ్బీఎస్ కాలనీ గీతా మందిర్ ప్రాంతాల్లో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమం ప్రజల్లో విశేష చైతన్యం నింపింది..**





విభారే న్యూస్ ఆగష్టు 6 ఎమ్మిగనూరు..పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, 21 వ వార్డ్ సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు షేక్ సయ్యద్ చాందు ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఒక్క ఏడాది కాలంలోనే ప్రజల్లో తీవ్ర నిరాశను కలిగించిన విధానం గురించి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు తీవ్రమైన విమర్శలు చేశారు. "బాబు ష్యూరిటీ ? మోసం గ్యారంటీ" అనే నినాదంతో, ఎమ్మిగనూరు పట్టణంలోని 21 వ వార్డు హెచ్ బీ ఎస్ కాలనీ,గీతా మందిర్ ప్రాంతాల్లో నిర్వహించి ఇంటింటి ప్రచార కార్యక్రమం ప్రజల్లో విశేష చైతన్యం నింపింది.ఈ ప్రచారం, వైసీపీ ఎంపీగా సేవలందించిన నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప అధ్యక్షతన, 21 వ వార్డ్ సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు షేక్ సయ్యద్ చాందు గారి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ప్రజల ముందుకు వెళ్లిన నాయకులు, చంద్రబాబు ప్రభుత్వం హామీలపై మౌనాన్ని, అమలులో శూన్యతను వివరించారు. 2024 ఎన్నికల సమయంలో ఎన్డీఏ కూటమి ఇచ్చిన 100కు పైగా హామీల్లో ఒక్కదాన్ని కూడా అమలు చేయని ప్రభుత్వం, నేడు "సుపరిపాలన ? తొలి అడుగు" అంటూ మరో మోసం ప్రారంభించిందని తీవ్రంగా మండిపడ్డారు. ఇది తొలి అడుగు కాదు ? చంద్రబాబు రాజకీయ జీవితం చివరి అడుగని ప్రజలు అంటున్నారని తెలిపారు.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడుతూ, ప్రభుత్వ వ్యతిరేకత వ్యక్తపరచిన వారికి తప్పుడు కేసులు పెట్టడం, అరెస్టులు చేయడం, కార్యకర్తలపై కక్షసాధింపుగా వ్యవహరించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే చర్యలని అభివర్ణించారు. తమవంతుగా ప్రతి గడప వద్దకు వెళ్లి నిజాలను చెప్పడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.వైయస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో అందిన నవరత్నాలు, గ్రామ-వార్డు వలంటీర్ వ్యవస్థ, నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నిధుల జమ వంటి అంశాలను ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని చెప్పారు. గత పాలన ప్రజల గుండెల్లో నిలిచిపోయిందని, చంద్రబాబు హామీలను జ్ఞాపకం చేసేలా ఈ ప్రచార యాత్ర కొనసాగుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మునిసిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహమ్మద్,రాష్ట్ర చేనేత విభాగ ప్రధాన కార్యదర్శి మాచాని వెంకటేష్, జిల్లా చేనేత అధ్యక్షులు యం.కె శివ, జిల్లా అధికార ప్రతినిధి కే సునీల్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు,జిల్లా మైనారిటీ విభాగ ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్, జిల్లా మేధావుల ఫోరం కార్యదర్శి బాబా ఖాన్, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు ఖాసిం బేగ్,నియోజకవర్గ ఐటి సెల్ అధ్యక్షులు మాచాని సోమేశ్, పట్టణ యూత్ అధ్యక్షులు బోయరాజు,పట్టణ మైనారిటీ అధ్యక్షులు ముల్ల రసూల్,పట్టణ రైతు విభాగ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,పట్టణ మహిళ అధ్యక్షురాలు లతా రెడ్డి,పట్టణ డాక్టర్ విభాగ అధ్యక్షులు యుసూఫ్, పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజి ,పట్టణ కార్యదర్శులు గుర్వ మాభాషా,15వ వార్డ్ ఇంచార్జ్ ఫయాజ్, మాచాని రఘు,టి.కె గౌస్,ఉస్మాన్, 29 వ వార్డు ఇంచార్జ్ పామయ్య, నరసింహులు, మంజునాథ్,5 వ వార్డ్ ఇబ్రహీం,సోషల్ మీడియా సభ్యులు షరీఫ్ ,రవికుమార్,21 వ వార్డ్ నాయకులు గొల్ల రాజేష్,పాండు, హనుమంతు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేంద్రియానాం నయనం ప్రధానం.

**- డాక్టర్ హేమంత్ కుమార్ చే ఉచిత కంటి ఆపరేషన్లు..**









విభారే న్యూస్ ఆగష్టు 06 ఎమ్మిగనూరు..ఆర్ కే కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ హేమంత్ కుమార్ చే జూలై నెలలో ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా 70 ఉచిత కంటిఆపరేషన్లు జరిగాయి ,ఈ సందర్భంగా రోగులను పరీక్షించి వారికి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు డి.ఎస్పి .ఎంఎన్ భార్గవి హాజరై మాట్లాడుతూ ఆర్కే హాస్పిటల్ లో దాదాపు 20 సంవత్సరాలుగా సేవలందిస్తూ... ఒకటిన్నర సంవత్సరంలో ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా 700 ఉచిత కంటిఆపరేషన్లు చేయటం హర్షించదగ్గ విషయం , సర్వేంద్రియానాం నయనం ప్రధానం అన్నారు .కంటి చూపు ఉంటే ఎక్కడికైనా వెళ్లొచ్చు పనులు చేసుకోవచ్చు చూపు లేకపోతే అంధకారం, కంటిచూపు లేని వాళ్ళు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో వాళ్ళు పడుతున్న కష్టాలు చూస్తే మనసు చలించిపోతుందని ,నేను కూడా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన వ్యక్తిని అని అనేక సూచనలు ఇస్తూ గుర్తు చేశారు ఇక ముందు రోజుల్లో కూడా మీరు మంచి సేవలు అందించాలని ఇలాంటి వైద్యులు అందుబాటులో ఉన్నందుకు చాలా అదృష్టం అని సంతోషం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో భాగంగా టౌన్ సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్లు ఆపరేషన్ చేసిన తర్వాత మీరు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో అవి తూచా తప్పకుండా పాటించాలని గుర్తు చేశారు, ప్రస్తుత పరిస్థితులు బాగా లేవు అనవసరమైన ఫోన్ కాల్స్ వస్తే వాటిని లిఫ్ట్ చేయొద్దని, నమ్మవద్దని సైబర్ నేరాలు ఎక్కువగా ఉన్నాయి కనుక అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సమావేశంలో ఆర్కే హాస్పిటల్ డాక్టర్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఒకటిన్నర సంవత్సర కాలంలో 700 ఉచిత కంటే ఆపరేషన్లు జరిగాయి ఇప్పటివరకు ఎలాంటి సమస్య రాలేదని పరిమితంగా ఆపరేషన్లు చేసి ఏ ఒక్కరికి ఫేల్ కాకుండా ప్రతి ఒక్కరికి చూపు వచ్చే విధంగా ఆపరేషన్?ఆపరేషన్లు చేయడంలో అప్రమత్తంగా ఉన్నామని అన్నారు. ఆపరేషన్ చేయించుకున్న వాళ్ళు మేము చెప్పిన జాగ్రత్తలు పాటిస్తే చూపును కాపాడుకున్న వాళ్ళు అవుతారని అన్నారు రాబోయే కాలంలో ఇక ముందు కూడా మేము ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా సేవలు ఉచితంగా అందించడానికి ముందుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ ప్రెసిడెంట్ నటరాజ రెడ్డి కార్యదర్శి సుధాకర్ రావు డాక్టర్ గణేష్, మేనేజింగ్ డైరెక్టర్ అనురాధ, రాజేంద్రప్రసాద్ కమలమ్మ, హాస్పిటల్ సిబ్బంది ఆనందరావు ,శివ ,కుమార్,లక్ష్మి, శాంతి, రఘు, ఇస్మాయిల్ ,హీరావతి, సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత రంగ పునరుజ్జీవానికి వై హెచ్ ఎల్ యాప్ ఓ నూతన అధ్యాయం..

**- బుట్టా దంపతుల ప్రయత్నాలను ప్రశంసించిన వైయస్ జగన్ మోహన్ రెడ్డి...**



ఎమ్మిగనూరు ఆగస్ట్ 06 విభారే న్యూస్...ఎమ్మిగనూరు నియోజకవర్గంలో చేనేత రంగాన్ని మరింత పురోగతిపథంలోకి నడిపించేందుకు తీసుకుంటున్న వినూత్న చర్యలకు పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. 06.08. 2025 తేదీన డోన్ పట్టణంలో మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ కుమారుని వివాహ కార్యక్రమానికి హాజరైన సందర్భంలో, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక, బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివనీలకంఠ తో కలిసి, ఇటీవల తయారు చేసిన వై హెచ్ ఎల్ యాప్ (ఎమ్మిగనూరు హెరిటేజ్ లూమ్స్) గురించి సమగ్ర వివరాలు ఆయనకు తెలియజేశారు.ఈ యాప్ ద్వారా ఎమ్మిగనూరు ప్రాంత చేనేత కార్మికులకు నూతన మార్కెట్ అవకాశాలు, ఆధునిక డిజిటల్ వేదికలు అందుతాయనీ, వారి శ్రమకు వ్యాపార గౌరవం కలుగుతుందనీ బుట్టా దంపతులు తెలిపారు.స్థానికంగా చేనేత ఉత్పత్తులను ప్రపంచ మార్కెట్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో రూపొందించిన ఈ యాప్ చేనేత కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపరచే దిశగా కీలక మలుపుగా నిలవనుంది.ఈ ప్రణాళికకు అనుకూలంగా స్పందించిన వైయస్ జగన్ మోహన్ రెడ్డి, "సాంప్రదాయ కళల పరిరక్షణకు, గ్రామీణ ఉపాధికి, మహిళా శక్తికి బలాన్నిచ్చే మీ ఈ సృజనాత్మక ప్రయత్నం అభినందనీయం," అని ప్రశంసించారు.ఇలాంటి కార్యక్రమాలే సంస్కృతిని నిలబెట్టేందుకు, ప్రజల జీవితాల్లో మార్పును తీసుకురావడంలో కీలకమైనవని పేర్కొన్నారు.

## ఘనంగా జాతీయ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



కర్నూలు విభారే న్యూస్... ఆల్ ఇండియా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ ఇమ్రాన్ ప్రతాప్ గడి గారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగినవి. బుధవారం కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ ఖజా హుస్సేన్ గారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగినవి. మాజీ ఎమ్మెల్సీ, మాజీ డిసిసి అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు గారు ముఖ్యఅతిథిగా హాజరై మైనార్టీ సెల్ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి ఇమ్రాన్ ప్రతాప్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేశారు. అనంతరం సుధాకర్ బాబు గారు మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుని వేడుకలు జరుపుకోవడం శుభ పరిణామనీ ఇలాంటి వేడుకలు ముస్లిం మైనార్టీ నాయకుల ఐక్యతను చాటి చెబుతుందని తెలియజేశారు. అనంతరం ఖాజా హుస్సేన్ గారు మాట్లాడుతూ మా జాతీయ అధ్యక్షుని వేడుకలు జరుపుకోవడం మాకు ఎంతో ఆనందంగా ఉందని కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే మా లక్ష్యం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ముషీద్ పీర్ ఖాద్రి పాషా, రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు సెల్ చైర్మన్ ఎన్సి బజారన్న, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ నవీద్, ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ ఈ లాజరస్ మైనార్టీ సెల్ నాయకులువసీభాష, మొదలగువారు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190